కథానిక

ఆహుతి

శ్రీ "రాజు"

సాయంకాలం నాలుగు గంటలు దాటింది. అయినా ఎండ తీవ్రత తగ్గలేదు. రామం కాళ్ళీడ్చుకుంటూ ఇంటికి చేరుకున్నాడు. అతనెంతగానో డస్సిపోయాడు. ఎక్కడెక్కడ తిరిగాడో, ఎంత విసిగి వేసారాడో ఎవ్వరినీ ఒక్కమాట కూడా చెప్పలేదు.

ఇంటిగుమ్మం చేరవేసివుంది. తలుపు నెట్టి లోపల ప్రవేశించాడు. ఎదురుగా అమ్మ రాధమ్మ అగుపించింది. ఆమె ఆప్యాయతగా అతని ముఖంలోకి చూచింది.

ఆ చూపునుండి తప్పించుకునేందుకు రామం త్వరగా ముందుకు సాగాడు. ఆమె జాలిగా ప్రశ్నించింది. "ఏమిరా నాయనా! అలా వున్నావు?"

తల్లివైపు చూడకుండానే రామం సమాధానం చెప్పాడు. "ఏ మీ లేదమ్మా! మామూలే!"

లోపల ప్రవేశించి చేతిలోవున్న వార్తా పత్రిక టేబుల్ మీదికి విసిరాడు. ఉస్సురోమంటూ ఎదురుగా వున్న మంచంపై వాలాడు.

రాధమ్మ అతనికి దగ్గరగా నిలుచుకుని యేమైనా చెప్పుతాడేమో వినాలని ఆశించింది. కాని రామం ప్రక్కకు తిరిగి కన్నుమూసుకున్నాడు. రాధమ్మ లోలోపల కుమిలి పోయింది. తనకు ఒక్కగానొక్క బిడ్డ. ఆ ఒక్కడూ యీనాడు నానా ఇడుములూ పడుతున్నాడు.

రామానికి నిండా పాతిక సంవత్సరాలు లేవు. 1932 స్వాతంత్ర్యోద్యమం రోజుల్లో పుట్టాడు. అప్పటికి రామం తండ్రి రాఘవరావు సత్యాగ్రహ ఖైదీగా ఎక్కడో జైలులో వున్నాడు.

ఆనాడు రాఘవరావు సత్యాగ్రహం చేయబోతూంటే నిండు చూలాలుగానున్న తనుఅతని కాళ్ళపై పడి విరమించుకో వలసిందిగా ప్రాధేయపడింది. రాత్రింబవళ్లు విలపించింది. ఒకరోజంతా భోజనమాని కూర్చుంది. రాఘవరావుకూడా ఆమెను గురించి తాపత్రయపడ్డాడు. బుజ్జగించాడు. అయినా రాధమ్మపట్టు విడువలేదు. విధిలేక రాఘవరావు "పరే విరమించుకుంటానులే లేచి భోజనం చేయి" అన్నాడు. నెమ్మదిగా ఆమెను పుట్టింటికి పంపాడు.

కాని తరువాత పోలీసులు రాఘవరావును అరెస్టు చేసారు. ఆ వార్త విన్న రాధమ్మ మూర్ఛవచ్చి పడిపోయింది. తరువాత పదిదినాలు హాస్పిటల్లో వుంది. సుఖంగానే ప్రసవించింది. "మగబిడ్డ" అని ఆ నర్సు చెప్పగానే ఆమె హృదయం ఆనందంతో ఓలలాడింది.

♦ ♦ ♦

కొన్నాళ్లకు రాఘవరావు జైలు నుండి జాబు రాశాడు "నా రాధా! నీవు వీరమాతవైనందున నేనెంతో ఆనందిస్తున్నాను. మన బాబును చూడటానికి నేనెంతగానో ఆరాట పడుతున్నాను. ఇంకన్నాళ్ళు! ఆరు మాసాలు చిటికలో గడిచిపోతాయి."

ఆ జాబు చదువుకొన్న రాధ ఆనందంతో తన్మయత్వం చెందింది. వచ్చే - పోయే స్నేహితులకు, బంధువులకు ఒక పవిత్ర సందేశంలా ఆ జాబును పదే పదే చదివి వినిపించేది. చెమటతో నాని, చింకి, చినిగిపోయిన రాఘవరావు వచ్చేంతవరకు జాబు పదిలంగా దాచింది.

♦ ♦ ♦

రోజులు దొర్లిపోయాయి. సంవత్సరం గడవకుండానే రాఘవరావు శిక్షపూర్తిచేసి బయటపడ్డాడు.

శిల్పావశిష్టుడుగా నున్న రాఘవరావును చూచి రాధమ్మ నిశ్చాంతి పోయింది. కొడుకును కన్నాననే ఆనందంలో కొంత కాలానికైనా రాఘవరావు ఆరోగ్యం కోలుకోలేక పోతాడా! అని ఆమె సంతృప్తి చెందింది.

కాని రాఘవరావు ఆరోగ్యం నానాటికీ క్షీణించింది. ఆ స్థితిలోనైతేం రాఘవరావు తమ కొడుకు భవిష్యత్తును గురించి ఆలచనలు పలచనలు చిత్రించి గొప్పగా చెప్పేవాడు. "నేను కాంగ్రెసు అయితే మా వాడు కమ్యూనిస్టో, ఏ గొప్ప విప్లవకారుడో" అవుతాడని అనేవాడు. ఆ మాటలు వింటూన్నప్పుడు రాధమ్మ హడసంతోషించేది. ఆరోజుల్లో ఆ పదాల తాత్పర్యం ఆమెకు అంతగా తెలియవు.

ఒకనాడు "బాబుకు నామకరణం చేయండి" అందిరాధమ్మ.

రాఘవరావు వెంటనే అన్నాడు. "బాబు మా బాబుగానే చెలామణీ కావాలని నా ఆశ. మా నాన్న పేరు రామశాస్త్రిగా. రాము అని పిలుద్దాం"

ఈ మాటలకు రాధమ్మ ఎంతో ఆనందించింది. మామగారు తనపట్ల ఎంతో ఆప్యాయంగా వుండేవారు. బాబుకు వారి పేరుపెట్టి వారి ఋణం తీర్చుకోవాలి అని అప్పుడప్పుడు ఆమె అంటూ వుండేది. కాని రాఘవరావు ఏ గాంధో, తిలకో, నెహ్రూ, పటేల్ పేరో పెడతారేమోననికూడా భయపడేదామె.

♦ ♦ ♦

రామానికి అయిదో యేట అక్షరాభ్యాసం చేశారు. రాఘవరావు జైల్లో కోల్పోయిన ఆరోగ్యం కోలుకోకపోగడమేగాక క్షయ వ్యాధితో బాధపడి ఇల్లు, పొలాలూ అన్నీ గుల్ల చేసుకొని ఆ తరువాత కొద్దిరోజులకే కన్నుమూశాడు.

ఎటు చూచినా ఎవ్వరూ లేరు. సంసార భారమంతా రాధమ్మే నిర్వహించుకోవలసి వచ్చింది.

ఉన్నట్టుకు అంతా తెగటార్చి అప్పులు లేకుండా చేసింది. మిగిలింది యేదో భుక్తికీ, బాబు చదువుకూ చాలక పోతుందా! బాబు ప్రయోజకుడై సంపాదించలేకపోతాడా అని సంతృప్తి చెందింది.

♦ ♦ ♦

సంవత్సరాలు అట్టే దొర్లిపోయాయి. రామానికి యిరవయ్యో సంవత్సరం జరగబడడం బి. ఏ ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణుడు కావడం రెండూ ఒకేసారి జరిగాయి.

పిల్లనిస్తామంటూ ఎందరో వచ్చారు. కాని సాంప్రదాయం చూచి నిశ్చయించుకోవాలని రాధమ్మ అభిలాష. తల్లి ఎప్పుడైనా కొడుకుదగ్గర పెండ్లి ప్రస్తావన తెస్తే రాము ఇప్పుడు తొందరేమిటి అనేవాడు. రాధమ్మకు వచ్చిన ఒకటి రెండు సంబంధాలు కాదని తోసిపుచ్చాడు.

పెండ్లి సమస్యపై అసలు రాము అభిప్రాయం తెలుసుకునేందుకు రాధమ్మ యత్నించింది. అతని స్నేహితుల్ని పిలిచి ఆరా తీసింది. అందులో ఒకతను చెప్పేశాడు రాముకో ఇంటరుకరకు చదివిన సుశీల అనే అమ్మాయితో అతడు తిరుగుతూ వుంటాడనీ, వాళ్ళిద్దరు వివాహం చేసుకుంటారని అందరు అనుకుంటున్నారనీ.

ఇక సరే! రాధమ్మ ఆ పిల్ల మంచి చెడ్డలు, కులగోత్రాలు, రూపురేఖలు అన్నీ స్వయంగా వెళ్ళి చూచింది. తన కన్నీ నచ్చాయి. ఇక రాముకు అంతకుముందే నచ్చాయిగా చుట్టి కట్టిన - కానుకా లేక పోయినా మంచిరోజు చూచి త్వరలో పెండ్లి ముగించింది.

♦ ♦ ♦

రామం ఉద్యోగంకొరకు పడరాని పాట్లన్నీ పడ్డాడు. కరుడుకట్టిన వ్యాపారస్థుల చుట్టూ తిరిగాడు. నిద్దయులైన అధికారుల చుట్టూ తిరిగాడు. స్వార్థపరులైన నాయకులను ప్రాధేయపడ్డాడు. అయినా ప్రయత్నం ఫలించిందికాదు.

ఇక అప్పుడు రాధమ్మ చొరవతీసుకుంది. 1932 లో తన భర్తతోపాటు జైలుకు పోయినరాజు ఈనాడు పెద్ద అధికారంలో వున్నాడు. 1940 స్వాతంత్ర్యోద్యమం రోజుల్లో ఆ రాజు రహస్య జీవితం గడుపవలసి వస్తే తమ ఇంట్లో దాచితాను అన్ని కష్టాలు భరించింది. రాజు జైలుకు పోతే గర్భవతిగా వున్న రాజు భార్యకు తను స్వయంగా పురుడు పోసింది.

ఈనాడు రాజు తనవాళ్ళ కందరికీ కొప్పలూ ఉద్యోగాలు యిప్పిస్తున్నాడు. ఎన్నో ఉపకారాలు చేసిన తనకు యీ చిన్న సహాయం చేయకపోతాడా! అని ఆలోచించుకుంటూ ఒకరోజున రాజు ఇంటికి పయనమై పోయింది. రాధమ్మను రాజు, ఆయన భార్యా పూర్ణమ్మ ఎంతో ఆప్యాయతతో సత్కరించారు. రాము ఉద్యోగం విషయం అడిగితే "అది ఎంతపని, రేపే పంపించు చూస్తా" నన్నాడు రాజు.

♦ ♦ ♦

రాధమ్మ ఇక తన కష్టాలు గట్టెక్కినట్లే భావించింది. సంతోషంతో కొడుక్కి యీశుభవార్త అందజేసింది.

రాము రాజు ఇంటి చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగాడు. రాజు ఒకరోజున "ఎక్కడో మారు మూల ప్రదేశంలో నున్న ఒక సబ్‌ఫీసులో జూనియర్ గుమాస్తా పోస్టు (పెంపరరీ) ఖాళీవుంది. రు 70/-లు జీతం. రేపే దరఖాస్తు పెట్టు" అంటూ తానో జాబుకూడా వ్రాసియిచ్చాడు.

కాని యీలోపున లేడియో కార్యాలయం నుండి తను లోగడ పెట్టుకున్న దరఖాస్తుపై ఇంటర్వ్యూకి రమ్మంటూ మరో జాబు కూడా వచ్చింది. రాము ఆ యింటర్వ్యూకి వెళ్లాడు. రు 120/- లతో ఆ ఉద్యోగం కుదిరింది.

♦ ♦ ♦

1955 ఎన్నికల తరువాత రాము కమ్యూనిస్టులకు ప్రచారం చేసినట్లు ఆరోపిస్తూ సంజాయిషీ చెప్పుకోవలసిందిగా ఉత్తర్వులు వచ్చాయి.

తన భావాలు యేవైనప్పటికీ తను మాత్ర యీ ఎన్నికలలో ఎవ్వరికీ ప్రచారం చెయ్యలేదని తన నిర్దోషిత్వాన్ని రుజువుచేస్తూ పై అధికారులకు తెలుపుకున్నాడు. అయినా ఉద్యోగం ఊడిపోయింది.

♦ ♦ ♦

అప్పటికి రాము భార్య సుశీల టెలిఫోన్ ఎక్స్‌ఛేంజి ఆఫీసులో ఉద్యోగం చేస్తూంది. రాము తిరిగి ఉద్యోగం సంపాదించడానికి పడరాని పాట్లన్నీ పడుతూన్నాడు.

సుశీల ఒకరోజున బిక్కముఖంతో ఇంటికివచ్చి తనను ఉద్యోగం నుండి తీసివేశారని చెప్పింది. ఖాళీలో ఎవరిని వేశారని రాము అడిగాడు. "మాజీ జిల్లాకాంగ్రెస్ అధ్యక్షుడి తాలూకు అమ్మాయి. మూడు సార్లు యస్. యస్. యల్. సి. తప్పి రెండేళ్ళు కష్టపడి మెట్రిక్ కట్టి, తరువాత మూడేళ్లకు ఆంధ్రా మెట్రిక్ పాసైంది. నా స్థానంలో ఆ అమ్మాయిని ఎప్పాయింట్ చేసారు" అంది సుశీల.

♦ ♦ ♦

ఈ స్థితిలో రాధమ్మ యోచనలు పరిపరివిధాల పోయాయి. కొడుకు కోడలు ఇద్దరూ నిరుద్యోగ వంకులే. ఏబికిరికీ యీనాడు ఉద్యోగం లేదు. ఇతరత్రా రాబడివచ్చే ఆశ కాశం అంతకంటే లేదు. సంసారం గడవడం రాధమ్మకు దుర్భరంగా తోచింది. రోజులు గడచినకొద్దీ పరిస్థితి మరీ హీనంగా చూచింది. అందులో సుశీల గర్భవతి. ఆమె పురుడు వళ్ళవుచ్చేమార్గం అగుపించలేదు. ఇట్లాంటివన్ని చిన్నంచితుకు అన్నీ తాకట్టుకు పోతాయి. రాధమ్మకు అంతా అయోమయంగా వుంది.

ఒకరోజున సుశీల వార్తా పత్రిక చూస్తూ "రెండో పంచవర్ష ప్రణాళికలో కోటి మందికి ఉద్యోగాలు కల్పించబడతాయి" అని బిగ్గరగా చదివింది.

దానిపై రామం చేసే వ్యాఖ్య వినాలని ఆమె సంకల్పం. వాక్యం పూర్తిచేసి సుశీల రామం ముఖంలోకి చూసింది.

"అంతా పెభాష్" అన్నాడు రామం.

సుశీల మళ్ళీ రెండో వాక్యం అందుకుంది. "అందరికీ ఉచిత విద్యా - వైద్య సౌకర్యాలు, ప్రతి ఒకరికీ భూవసతి, గృహవసతి, పెద్ద ఎత్తున పారిశ్రామికాభివృద్ధి, సర్వతోముఖాభివృద్ధి" అని ఆపుచేసి, "దీనిపై మీ అభిప్రాయం యేమిటా!" అని ప్రశ్నిస్తున్నట్టుగా ఆమె రామంవైపు చూచింది.

రామం చికాకుతో లేచి నిలబడ్డాడు. ఆవేశంతో ఒక్కసారిగా "అంతా బోగస్" అన్నాడు.

"ఏం అసలు యేరంగంలోను అభివృద్ధి అంటూ లేదంటారా?" అని రామాన్ని కొంచెం రెచ్చగొడుతూ అడిగింది సుశీల. ఆమె ప్రయత్నం ఫలించింది. రామం వెంటనే అన్నాడు.

"లేకేం! పుండు. నష్టపరిహారం పేరుతో పెట్టుబడిదార్లకు, భూస్వాములకు కోట్లు కట్టబెట్టడంలో పేదల సొగసులోనున్న బంజర్లు ధనికులకు కట్టబెట్టడంతో, కంట్రాక్టర్ల - వ్యాపారస్థుల దోపిడీలూ, అన్నతలున్నా లేకపోయినా తమ వారికి ఉద్యోగాలిచ్చుకోవడంలో" అన్నాడు రామం అటూ - ఇటూ పచారుచేస్తూ.

సుశీల యేమో ఆడగాలని ప్రయత్నించింది. కాని రాధమ్మ రెండు గ్లాసులతో కాఫీ తెచ్చి చెరో గ్లాసు అందించింది.

రామం తల్లివేపుచూస్తూ అన్నాడు. "అమ్మా మనకువచ్చే ఆదాయంలేదు. ఖర్చు తగ్గించుకోకపోతే అప్పులు పెరిగి నడుబాట్ల పాలవుతాం. రేపటి నుండి కాఫీ మానేద్దామమ్మా" అంటూ సుశీలవైపు చూచాడు.

సుశీల కాదనలేదు. రాధమ్మ ఊరుకుమంటూ ఖాళీ గ్లాసులు రెండూ పుచ్చుకుని లోపలికిపోయింది.

♦ ♦ ♦

దినాలు గడిచినకొద్దీ ఇంట్లో రభస ఎక్కువైంది. కొడుకూ, కోడలి మధ్య వాద - ప్రతివాదనలు - అభిప్రాయ భేదాలు పెరిగిపోయాయి. సుశీల ఒకరోజున రామంఇంట్లోలేనిసమయంలో మాటరూపకి అత్తగారితో చెప్పి పుట్టింటికి వెళ్ళిపోడానికి సిద్ధమైంది.

అప్పుడు రాధమ్మ వద్దని చెప్పలేకపోయింది. కాని "అబ్బాయి వస్తాడుగా, వచ్చిన తరువాత ఆలోచించి పోరూడదా! వాళ్ల స్థితి మాత్రం యేమంత బాగుంది!" అంది కోడలితో.

"ఎప్పుడు వచ్చినా యేమి చేయగలరు యీ స్థితిలో" అంటూ చప్పుడించి సుశీల కట్టుబట్టతో బయలుదేరిపోయింది.

రాము దిక్కుతోచని స్థితిలో తిరుగుతూన్నాడు. కోడలు బయలుదేరి వెళ్ళిపోయింది. ఆ పుట్టింటి వాళ్లయినా ఆదుకునే స్థితిలో లేరు. ఇక బాకీలవాళ్ళకు సర్దిచెప్పుకోలేక తను నానా ఇక్కట్లు పడుతూంది.

♦ ♦ ♦

రాధమ్మకు రాజకీయాలంతగా తెలియవు. వంట ఇల్లే తన సర్వస్వమూను. తను వున్నంతకాలం కొడుకునూ- కోడలినీ సుఖపెట్టడమే ఆమె ఆశయం. ఆ ఆశయానికి నేడు విఘాతం ఏర్పడింది.

ఒక్కపూట గడిచేమార్గంలేదు. అదీగాక అప్పుడప్పుడు ఆమె వింటూన్న కొన్ని వార్తలు ఆమెలో నిస్పృహను కలిగించాయి. ఇటీవల ఉద్యోగం దొరక్క ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. మరోయువకుడు రైలు కింద పడ్డాడు. ఓ అమ్మాయి కిరోసిన్ పోసుకుని బట్టలకు నిప్పు పెట్టుకుంది. మరో అమ్మాయి బావిలో పడింది.

వీరంతా తమయోటి మధ్యతరగతి కుటుంబాలవారే.

ఈ దుష్టఫలితాలగురించి విన్న తరువాత ఏ క్షణాన ఏ దుర్వార్త వినవలసివస్తుందోనని రాధమ్మ హడలిపోయింది. ఆమెకు నిండా 50 సంవత్సరాలైనవి. కాని ఈ స్థితిలో తనకు నూరేళ్ళు నిండితే బాగుండును గదా అనుకుంది. తనకు ఓ మహామారి సోకి చావగూడదా అని, భూమిబ్రద్దలైతే బాగుండునని కోరుకుంది. మిన్ను విరిగి మీద పడాలని తన ఇష్టదేవుళ్ళ నందనీ ప్రార్థించింది.

♦ ♦ ♦

రామానికి ఉదయంనుండీ భోజనం లేదు. ఎక్కడో కొద్దిగా నీళ్ళు తెచ్చి పాగించింది. తికొక్క పేతి నేందుకు రామం ఇష్టపడలేదు. బ్రతిమలాడింది. అతను పడకలేదు.

దొడ్లో ఉన్న బావిలో ఏదోపడిన శబ్దం వినిపించింది. రామం లేచి బావి దగ్గరకు పరుగెత్తాడు. రాధమ్మ బావిలో బుటకలు వేస్తూంది. అమ్మా అంటూ అతనూ బావిలో దూకాడు.

♦ ♦ ♦

తరువాత ఇరుగు-పొరుగు అంతా పోగయ్యారు. తల్లీ - కొడుకులు సెనసేసుకునివున్న శవాలను బయటికి తీశారు.

నేటి పత్రికాసాహిత్యం - దాని మంచిచెడ్డలు

శ్రీ కొడవటిగంటి కుటుంబరావు

ప్రజలలో జానాటికీ పెరిగిపోయే పఠనాభిరుచ్యాన్ని తృప్తిపరచటానికి నేడు పత్రికలు బహుముఖాల కృషి సాగిస్తూ, పలురకాల సాహిత్యాన్ని సృష్టిస్తున్నాయి. ఆధునిక కవులూ, కథకులూ చేసే రచనలతోబాటు, జానపదగేయాల సంకలనమూ, పాత సాహిత్యం తాలూకు విమర్శా, పరిశోధనలూ, బాలసాహిత్యమూ, స్త్రీల కోసం ప్రత్యేక శీర్షికలూ, సినిమా వ్యాసాలూ, రాజకీయ వ్యాసాలూ, డిటెక్టివ్ సాహిత్యమూ, సెక్స్ సాహిత్యమూ మొదలైనవి పత్రికలలో వెలువడుతున్నాయి. పత్రికలు ఈ కృషిని వ్యాపార దృష్టితోనే సాగిస్తున్నప్పటికీ, వాటి గమ్యం, జన బాహుళ్యంలో వ్యక్తిగత కథనరూపంగా చూసినట్టయితే పత్రికల కృషి బాగానే ఉన్నదని చెప్పాలి.

పైన చెప్పిన సాహిత్యంలో కొంత ఉదాత్తంగానూ, మరికొంత చీలవంగానూ; కొంత ప్రయోజనకారిగానూ, మరికొంత నిష్ప్రయోజనంగానూ; కొంత విజ్ఞానప్రదంగానూ, మరికొంత పాఠకులను మభ్యపెట్టేదిగానూ ఉన్నమాట నిజమే. కాని ఈ తేడాలు ఉండితీరుతాయి. వాటిని అవగాహన చేసుకోవలసింది పాఠకులు. అనేక పాశ్చాత్య దేశాలలోకంటె మన దేశంలో వెలువడే పత్రికా సాహిత్యం కల్మషరహితంగా ఉన్నందుకు మనం సంతోషించాలి. ఈ సాహిత్యం పూర్వంకంటె సర్వతోముఖంగా ఉంటున్నందుకుకూడా మనం సంతోషించవచ్చు.

గడిచిన దశాబ్దంలో బాగా పైకి వచ్చినవి బాలసాహిత్యమూ, సెక్సు సాహిత్యమూ, సినిమా సాహిత్యమూ, ఇప్పుడిప్పుడు డిటెక్టివ్ సాహిత్యమూ.

బాలసాహిత్యం

బాలసాహిత్యం విషయంలో మన దేశంలో తెలుగువాళ్ళకంటె మిగిలిన అందరూ ముందుకువెళ్ళినట్టు కనిపిస్తుంది. మనమే ఆ ఖరుకు మేలుకున్నవాళ్ళం. తెలుగులో "బాల", "చందమామ" పత్రికలు వెలువడే నాటికి (1946-47) తమిళభాషలో కూడా అనేక బాల పత్రికలున్నాయి. అయితే ఈ లోపం త్వరలోనే చక్కబడినట్టు కనబడుతుంది. ఈనాడు తెలుగులో పిల్లల పత్రికలతోబాటు పత్రికలలో పిల్లల శీర్షికలూ, పిల్లల పుస్తకాలూ, గేయసంపుటాలూ, నవలలూ కూడా ఉంటున్నాయి. పిల్లల కోసం రామాయణ, భారత,భాగవతాలను బొమ్మలతోసహా అచ్చువేసిన సంస్థలున్నాయి.

బాలసాహిత్యం ధర్మమా అంటూ ప్రాచీన కథలు, వివిధ దేశాలకు సంబంధించినవి తెలుగులోకి అవతరిస్తున్నాయి. మార్క్ ట్వేన్, డికెన్స్ మొదలైన పాశ్చాత్యుల రచనలు తెలుగులోకి దిగాయి, ఇంకా అనేకం దిగుతున్నాయి. అరేబియా, రష్యా, చైనా వగైరా దేశాల జానపద కథలు తెలుగులోకి వస్తున్నాయి. బుద్ధజాతక కథలూ, బృహత్కథలోని కథలూ దిగుతున్నాయి. ఈనాడు పిల్లలు చదువుకొనటానికి తగినన్ని పుస్తకాలూ, పత్రికలూ ఉన్నాయి.

ఉగాది శుభాకాంక్షలు

నవయుగ ఫిలిమ్స్

Iris Inks for ALL PENS IN FIVE COLOURS

ఐరిస్ సిరాలు

ఫౌంటెన్ పెన్నులకు బాగా మంచివి.

తయారు చేసేవారు:

Research Chemical Laboratories, Madras-4, Bangalore-3, New Delhi-1.

REGHLAB'S Iris INK



మా అభిమానులకు, ఖాతాదారులకు నూతన సంవత్సరాది అభివందనములు

ప్రతి రబ్బరు వస్తువునకు

రూబీ రబ్బర్ వర్క్సు లిమిటెడ్ రూపీనగర్ పోస్టు చెంగనచెర్రి (S I)

హోసులు సక్షన్, డెలివరి, ఆర్మస్టు, ప్రెషర్ మొదలగు రకములు

షీటింగులు ఇన్సర్షన్స్, మ్యాటింగ్స్, ట్యూబింగ్స్, ఎబొనైట్ మొ॥

ఫ్రెడ్ రబ్బర్ (ఎక్స్‌ట్రూడెడ్) మరియు ఇతర రిట్రేడింగ్ మెటీరియల్స్.

పరిశ్రమలకు, ఆటోమొబైల్స్‌కు, రైల్వేలకు, మౌల్డెడ్ పరికరాలు

డీలర్లు & డిస్ట్రిబ్యూటర్లు

ఓరియంటల్ రబ్బర్ ట్రేడింగ్ కంపెనీ

12/152 బాలకృష్ణమాస్టు, మునిసిపల్ ఆఫీసురోడ్, విజయవాడ-1

మరియు బొంబాయి, బెజవాడ, మద్రాసు, సికింద్రాబాద్, ట్రిచీ, కోయంబత్తూరు, కోజికోడ్, ఎర్నాకులం, తిరుచూరు, త్రివేంద్రం మరియు నాగర్‌కోయిల్.

నూతన సంవత్సరాది అభివందనములు

శ్రీ దుర్గా కాఫీ అండ్ జెనరల్ స్టోర్సు

ప్రో॥ బి. నారాయణమూర్తి

పోస్ట్ నెం: 595, పెంటురోడ్ గవర్నరుపేట, విజయవాడ.

ఉగాది సందేశం

ఉన్మాదము, మూర్ఛ, హిస్టీరియా, మొ॥ మొండి దీర్ఘవ్యాధులకు ఎంతకాలమునుండి యున్నను చికిత్స చేయబడును.

అసాధ్యరోగ వైద్యశాల, (రిజిస్టర్డు) లబ్బీపేట, విజయవాడ-2.

మీకు కావలసిన శ్రేష్టమైన స్టేషనరీ సామానులకును, ఆర్టిస్టుల డ్రాయింగ్ పరికరములు మొదలైన వానికిన్, తాము యీక్రింది రనుపర్చిన అడ్రస్‌కు వ్రాసి అయినను లేదా స్వయముగా వచ్చి అయినను తీసుకొనవచ్చును.

వి. పెరుమాళ్ శెట్టి అండ్ సన్సు

బ్రాడీపేట గుంటూరు-2 * హెడ్ ఆఫీసు మద్రాసు-1